ఈకాలం
THE HONEST TELUGU DAILY




ఈకాలం

# నిర్మల్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ పై..

# చర్యలు తీసుకోవాలి!

## కలెక్టర్ కు తెలంగాణ మాదిగ జేఏసీ ఫిర్యాదు



ఈకాలం | న్యూస్

Devender Nukala

నిర్మల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శకుంతలపైన విజిలెన్స్ దర్యాప్తుచేసి, చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ జేఏసీ బాధ్యులు మల్లెల మనోజ్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ కు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఏజెన్సీలతో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటూ దళిత ఏజెన్సీలకు అన్యాయం చేస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె ఫోన్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ లను పరిశీలిస్తే అన్ని విషయాలు బయటపడతాయని పేర్కొన్నారు. వెంటనే దర్యాప్తు చేపట్టి లోటుపాట్లను సవరించి, అక్రమ మార్గంలో నడుస్తున్న ఏజెన్సీలను రద్దు చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు మనోజ్ పేర్కొన్నారు.

